'పులిని చూస్తే పులి ఎన్నడు అదరదు. మేక వస్తే మేక ఎన్నడు అదరదు. మాయరోగమదేమోగాని...' అంటూ దానికి కారణాన్ని కూడా వివరించిన మహాకవి ఎంత అనుభవంతో ఆ మా(పా)ట రాశాడో కాని అది అక్షరాలానిజమనిపిస్తోంది.



# పిరికి ప్రపంచం

అయ్యగారి శ్రీనివాసరావు

ప్రభు చెప్పిన మాటలు విన్న దగ్గర్నుంచి వేణుకి మనసు మనసులోలేదు. ఎప్పుడేం జరుగుతుందోననే బెంగ ఒకపక్క, జరగరానిది జరిగితే తను తట్టుకోడమెలా, అనే బెంగ ఒక పక్కపీకుతున్నాయి వేణుకి. తను ఒంటరివాడు. పలుకుబడిగానీ, సంఘంలో ఎక్కువమందితో పరిచయంగానీ లేనివాడు. అలాటి తను అనవసరంగా నోరుజారి, కోరి ప్రమాదం తెచ్చుకున్నట్లయింది. అయినా అంతమందిలోనూ ఎవరికీ లేని బాధ తనొక్కడికే ఎందుకు కావలిసొచ్చింది? అందరిలా, తనూ నోరుమూసుకుని కూర్చుంటే ఏ బాధాలేకపోనుకదా?"

అలా ఆలోచిస్తూన్న వేణుకి మధ్యాహ్నం జరిగిన సంఘటన గుర్తొచ్చింది.

లంచ్ అవర్లో ఒకచోట చేరి కబుర్లు చెప్పుకుంటూ భోజనాలుచేస్తున్న స్టాఫ్ దగ్గరికి వేణు కూడా వెళ్ళాడు. సాధారణంగా ఎవరితోనూ పెద్దగా కలవని వేణు ప్రభుతో పనుండి వారిమధ్యనున్న ప్రభు దగ్గరకెళ్ళాడు. వేణు ఈ మధ్యే ప్రభుపనిచేస్తున్న ఆఫీసుకే ట్రాన్స్ఫర్ అయాడు. అతడే వేణుకి ఇల్లు కూడా చూపించాడు. వేణుని చూస్తూనే ప్రభు".

"ఏంటండోయ్ వేణుగారూ! ఏంటి విశేషం. ఉదయం కూడామా ఇంటికొచ్చారట. నేను లేను మీరొచ్చేసరికి" అన్నాడు పలకరిస్తూ.

"పొద్దున్న మీ ఇంటికొచ్చినపుడు ఆ రోడ్డు మీదున్న మురికి నీరు తప్పించుకోబోయి ఆ ప్రక్కనే ఉన్న చెత్తలో కాలువేశాను. మేకుగుచ్చుకుంది. అయినా మీ ఎదిరింటాయనకి బుద్ధీ జ్ఞానం లేనట్టుందే. ఆ ఇంట్లో వాడుకనీరు— అలా నలుగురూ నడిచే రోడ్డు మీదకొదిలేస్తాడా? అది చాలదన్నట్టు చెత్తంతా రోడ్డుమీదే పోయిస్తాడా? అతడు మనిషేనా?" అన్నాడు ఆవేశంగా. ఆ మాటకి ప్రభు జవాబివ్వకుండా మాటమారుస్తూ.

"ఇంతకీ ఏ పనిమీదొచ్చారు మాఇంటికి?" ముఖానికి నవ్వు పులుముకుని అడిగాడు వేణు కనిపెట్టలేదుకానీ అతడి ముఖంలో ఆందోళన ఉంది.

"ఆపని అయిపోయింది లెండి" అంటూ ఇందాకటి విషయాన్ని విడవకుండా "అయినా మీ ఇంటిముందే ఆ చెత్తాచెదారం, బురద అంత లావుంటే మీరెలా ఊరుకున్నారండీ? అసలు రోడ్డుమీద నడిచే జనం కూడా అడగలేదా?" అన్నాడుదానికి "పోనిద్దురూ! నడిచే వాళ్ళకి లేని ఇబ్బంది మా ఒక్కరికే వచ్చిందా? అయినా మేము నడవడానికి ఆ పక్కనుంచి దారి చిన్నదుందిలెండి" అన్నాడు విషయాన్ని అక్కడితో ముంచేస్తూ ప్రభు.

ఆమాటతో మరింత కోపం వచ్చిన వేణు "అదేనండీ మనబలహీనత. ఎదుటివాడు తప్పు చేస్తున్నా చూస్తూ ఊరుకుంటాంగాని అడగడానికి భయపడతాం. అంతవరకెందుకు రోడ్డుమీద

నలుగురి ఎదుటా ఒక అమ్మాయిని ఓ వ్యక్తి అల్లరి చేస్తున్నా ఆమె ఎంతగా ఆక్రోశించినా అందరూ చూస్తూ పోతారేగాని ఒక్కడు కూడా కలగజేసుకోడు. ఎందుకు? ఆమె తనకు సంబంధించిన వ్యక్తి కాదు కనుక. అంతే కాదు. అడిగితే ఆ వ్యక్తి ఏం చేస్తాడోననే భయం. అయినా అంతమందిలో ఒకడు, లేకపోతే నలుగురు కలిసి అడిగితే వాడేం చెయ్యగలడండీ? కానీ ఒక్కడూ పట్టించుకోడు. అందుకే ఇలాటి రాస్కెల్స్ ఇలా తయారౌతారు." ఉండండి నేనే ఇవాళ పోలీస్ స్టేషన్‌కి వెళ్ళి న్యూసెన్స్ క్రియేట్ చేస్తున్నాడని రిపోర్టిస్తాను, కలెక్టరుకి కూడా దాని కాపీ పంపుతాను. ఇలాంటి విషయాల్లో కలెక్టర్ చాలా స్ట్రిక్ట్‌గా ఉంటాడు లెండి" అన్నాడు ఆవేశంగా.

ఆ మాటలు వింటూనే అక్కడున్న వాళ్ళలో చాలామంది ఎవరిదారిన వాళ్ళు మౌనంగా వెళ్ళిపోతుండడం కనిపించింది. ఆమాటలు విన్న అక్కడే ఉన్న కోలీగ్ నాగభూషణం కలగజేసుకుంటూ.

"వేణుగారూ! ప్రతి విషయానికీ ఇలా ఆవేశపడిపోతే పనులుకావండీ. అయినా మీ ఇంటి ముందు ఏ ఇబ్బంది లేనపుడు మీకెందుకండీ ఆ విషయం?" అన్నాడు. అలా అన్నపుడు సౌమ్యంగానే అన్నా కొంచెం కోపంగానే ధ్వనించిందామాట.

ఆ మాటతో మరికొంతమంది అక్కడ్నుంచి వెళ్ళిపోవడం కనిపించింది వేణుకి. కాని అదేదీ పట్టించుకోకుండా.

"ఇలా ఎవరికి వారు ఊరుకోబట్టే వాడలా విర్రవీగుతున్నాడు. ఇవాళ నాకయింది. రేపు ఇంకొకరికౌతుంది. నేను మాత్రం రిపోర్టిచ్చే తీరుతాను" అన్నాడు. ఆ మాటవిన్న నాగభూషణం.


"ఇచ్చి చూడండైతే... అనేసి కోపంగా వెళ్ళిపోయాడు. అతడెందుకంతగా కోపగించుకుని వెళ్ళిపోతున్నాడో అర్థంకానంతలోనే అక్కడున్న ప్రభు మరిద్దరూ వేణుదగ్గరకొచ్చి.

"మీరు అన్నిచోట్లా నెమ్మదిగా ఉండేవారు ఇప్పుడు వాడితో గొడవెందుకు పెట్టుకున్నారండీ?" అన్నారు.

"నేనతడితో గొడవ పెట్టుకోడమేంటి?" అర్థం కాక అడిగాడు.

"మీరిందాక తిట్టిన ఆపెద్ద మనిషి భీమారావుకి ఇతడు కుడిభుజం. ఆ భీమారావుకి ఇతడు ఇదంతా మోసేస్తాడు. అయినా వాళ్ళిద్దరూ పరమమూర్ఖులండీ. మీరు తెచ్చుకున్నదే కాకుండా మామీదకి కూడా తెచ్చారు కదా?" అన్నాడొకాయన. ఇంతసేపూ తను మాట్లాడుతూంటే చాలా మంది ఎందుకు లేచివెళ్ళి పోయారో అప్పుడర్థమైంది వేణుకి. అతడేదో అంటుండగానే అందులో ఒకాయన అందుకుని.

"వేణుగారూ! మనం నోరు మూసుకుని ఉన్నంత వరకే ఏదైనా. నోరు జారామా ఇక మననెవరూ రక్షించలేరు. లోకంలో ఎన్నో జరుగుతు



ఒకవ్యక్తి కొత్తగా ఓ ఊళ్ళో మకాం పెట్టాడు. వాళ్ళింట్లో ఏదో ఫంక్షన్ చేయవలసి వచ్చింది. దాంతో ఆ వ్యక్తి మార్కెట్‌కు వెళ్ళి సరకులన్నీ కొనుగోలు చేసి వెనుదిరిగాడు. అంతలో వంటవాడు కావాలన్న విషయం గుర్తుకు వచ్చి దారిన పోయే వ్యక్తితో...

"ఏమయ్యా ఈ ఊళ్ళో వంట చేసేందుకు మనుషులు దొరుకుతారా?" అని ప్రశ్నించాడు.

"ఏంటండీ వేళాకోళం. ఈ ఊళ్ళో వంట చేసేందుకు కూరగాయలు దొరుకుతాయే తప్ప మనుషులు దొరకరండీ...' విసుగ్గా చెప్పి వెళ్ళిపోయాడు.

— వినోదిని, హైదరాబాద్.

న్నాయి. అవన్నీ ఎందుకు పట్టించుకోటం లేదంటారు ఎవరూ? పొరబాటున ఎవరైనా అడిగితే వాడికి మరెవరూ సాయం వెళ్ళరు. ఇంకెందుకు? ఆ అడిగిన వ్యక్తి ఒక్కడూ అయిపోడం వల్ల అతడే ఫూల్ అవుతాడు. అందుకే నోరు మూసుకుని ఊరుకున్నంత ఉత్తమం లేదు" అన్నాడు.

ఆ మాటలు వింటూనే మరొకతను అందుకుంటూ "అంతవరకెందుకండీ! పిల్లలతోటే మాట్లాడలేం ఈ కాలంలో. స్కూల్లో కుర్రాడు అల్లరిచేస్తేనే చూస్తూ ఊరుకుంటాడు గాని మాస్టరు వాడినేమీ అనలేకపోతున్నాడండీ. అలాంటి కాలం వచ్చింది" అన్నాడు.

ఆ మాటకి మొదటి వ్యక్తి అందుకుని "బస్సులు టైంకి నడవకపోతే అడగ గలుగుతున్నామా? మున్సిపాల్టీ వాళ్ళు వీధులు ఊడ్చకపోతే అడగ గలుగుతున్నామా? మనకి ఇబ్బంది కలిగిస్తూ పక్కింటివాడు మైకు పెట్టి సాటలు వేసుకుంటే అడగ గలుగుతున్నామా? ఏ పర్మిషనూ లేకుండా డబ్బున్నవాడు పెళ్ళి ఊరేగింపు పేరుతో గంటల కొద్దీ ట్రాఫిక్ జామ్ చేసేస్తుంటే అడగగలుగుతున్నామా? ఇలా చెప్పుకుంటూ పోతూంటే ఎన్నో ఉన్నాయి. కాని ఎన్నని పట్టించుకోగలం?" అన్నాడు.

ఆ మాటతో ప్రభు "సర్లెండి. అయిందేదో అయిందిలెండి. ఇకముందైన కాస్త జాగ్రత్తగా ఉండండి" అంటూ తన సీటులో కొచ్చేశాడు. వేణు కూడా మరో మాట లేకుండా వాళ్ళు చెప్పిన విషయాలతో భయంగానే సీట్లోకెళ్ళి కూర్చున్నాడు. అన్యమనస్కంగానే ఆఫీసయే వరకు పనిచేసి ఇంటిదారి పట్టాడు వేణు. నెమ్మదిగా నడుస్తున్నతడికి ఎదురుగా కనిపించిన దృశ్యం

"ఒక స్కూటర్ వ్యక్తి మెయిన్‌రోడ్‌లో రోడ్ మధ్యగా స్కూటరాపి మరెవరో వ్యక్తితో మాట్లాడుతున్నాడు. ఆ రోడ్డుమీద కొన్ని వందల మంది జనం నడుస్తున్నారు. స్కూటర్లవాళ్ళు సైకిళ్ళవాళ్ళు అంతా అతడిని తప్పించుకునే వెళుతున్నారు గాని ఒక్కడూ అతడ్ని "రోడ్డు మధ్యనేమిటండీ రోడ్డు పక్కన నిలబడి మాట్లాడుకోవచ్చు కదా?" అని ఎవరూ అడగడం లేదు. ఇంతలో ఒక వ్యక్తి ఆ స్కూటర్‌వాలాని తప్పించుకోబోయి పడిపోయాడు. అలా పడిపోయిన వ్యక్తి స్కూటర్‌వాలాని మనసులోనే తిట్టుకోడం వినిపించింది.

"ఎక్కడా చోటు లేనట్టు రోడ్డుకడ్డంగా నిలబెడతారు. బుద్ధి లేకపోతే సరి. చదువుకున్నా కామన్ సెన్స్ ఉండదు వెధవలకి" అన్న సైకిల్‌వాలా మాటలు విని వేణు

"ఆ మాటే అతగాడ్ని అడగొచ్చు కదండీ" అన్నాడు. అది విన్న సైకిల్‌వాలా "ఎందుకు లేండి లేనిపోని తగువులు" అన్నాడు.

ఆ మాట విన్న వేణుకి ఏదో గుర్తొచ్చిన వాడిలా "అతడేమైనా పలుకుబడి గల వ్యక్తా" అడిగాడు.

"అదెవరో నాకేం తెలుసు? ఎవరైనా సరే తగువులెందుకు లెండి. ఎవరితోనూ మాట్లాడలేం" అనేసి సైకిలెక్కి వెళ్ళిపోతున్న ఆ వ్యక్తినలాగే చూస్తూండిపోయాడు వేణు.

★ ★ ★

"ఛ...ఛ... ఎక్కడా నీతి న్యాయం లేకుండాపోయింది. పీరియాడికల్ ఇంక్రిమెంట్ నాలుగు నెలలు ఆలస్యమైతే ఎరియర్స్ డబ్బులకి కూడా లంచం ఇవ్వాలట. అదీకాక అది తనిచ్చాడట ఎలా ఉందో చూడండి లోకం" స్టాఫ్‌రూంలో అడుగుపెడుతూనే చిరాకుగా అన్నాడు రామారావ్ మాష్టారు. ఆ మాట విన్న అక్కడున్న వాళ్ళలో ఒకాయన

"ఎవరండీ అలా చేసింది?" అడిగాడు. దానికి రామారావు

"ఇంకెవరు? మన స్టాఫ్‌లో ఉన్నాడు కదా పాపాల బైరవుడు సత్యారావు. వాడిదికూడా పీరియాడికల్ ఇంక్రిమెంట్ ఈ నెలలోనే బిల్ పెట్టారు నా ప్రాణానికి. అది ఆసరాగా తీసుకుని "నేను జిల్లా పరిషత్‌కి వెళ్ళినపుడు గుమాస్తాలడిగితే పాతిక ఇచ్చాను. అందులో సగం మీరివ్వాలి" అని పన్నెండు రూపాయలు తీసుకున్నాడు. ఈ నెలలో ఇదో దండగ" అన్నాడు.

"మీరెందు కిచ్చారు? వాడి సంగతి మీకు తెలుసు కదా? ఇవ్వననలేకపోయారా?" అన్నాడొక టీచరు.

ఆ మాటకి రామారావు "పోనిద్దురూ. వాడి నోట్లో నోరెందుకు? పన్నెండు రూపాయల

కోసం లేనిపోని గొడవలెందుకు?" అనేశాడు.

ఆ మాట విన్న అక్కడ అందరికీ నిరుత్సాహం వచ్చింది. ఒకే స్కూల్లో పనిచేస్తున్నా తమ సాటి ఉపాధ్యాయుడైన సత్యారావు చేసే ఇలాటి నీచపు పనులకి అందరికి కసిగా ఉంది. కాని ఎవరూ ఏమనలేక పోతున్నారు.

అంతవరకెందుకు అందరినీ స్ట్రిక్ట్‌గా చూసే హెడ్‌మాస్టరు కూడా అతడే వేళకొచ్చినా, ఏంచేసినా ఏమనలేడు. అతడంటే ఎందుకంత భయమో ఎవరికీ తెలియదు. కాని తను పనిచేసిన ఆ రెండేళ్ళలోనూ తనకి ఆ కారణం మాత్రం తెలియలేదు కేశవరావుకి.

ఇప్పుడా సంఘటన గుర్తు రావడానికి కారణం లేకపోలేదు.

కేశవరావు టౌనులో ఉంటూ అక్కడికి పదిహేను కిలోమీటర్ల దూరంలో ఉన్న హైస్కూల్‌లో పనిచేస్తున్నాడు. మండల కేంద్రం కాబట్టి ప్రతి అరగంటకీ బస్సుంది. పిల్లల చదువులకి, మిగిలిన అవసరాలకీ బాగుంటుందని టౌనులో ఉండి వెళ్ళివస్తున్నాడు. పది గంటలకి స్కూలయినా అరగంట ప్రయాణం కాబట్టి తొమ్మిదిన్నర బస్సుకెళ్ళినా అందిపోతాడు. కాని ఎందుకయినా మంచిదని తొమ్మిది గంటల బస్సుకే వెళ్ళిపోతాడు. ఈ రోజు ఇన్‌స్పెక్షన్ ఉందని ఎనిమిదిన్నర బస్సుకే బయలుదేరాడు. కాని ఎనిమిదిన్నరదీ లేదు, తొమ్మిదిదీ లేదు, తొమ్మిదిన్నరదీ లేదు. గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయి. కేశవరావుకి. ఇన్స్‌స్పెక్షన్ చేసేది కొత్త డి.ఇ.వో. అసలే చండశాసనుడు. ఇవాళే ఇలా అయింది. అతడి భయానికి అంతు లేకుండాపోయింది.

మధ్య మధ్యలో ఆత్రుత కొద్దీ అక్కడ డ్యూటీకొచ్చిన కండక్టర్లని, డ్రైవర్లనీ అతడెళ్ళే బస్సు గురించి అడుగుతూనే ఉన్నాడు. వాళ్ళు వాళ్ళకి తోచిన సమాధానం మంచిగానో, నిర్లక్ష్యంగానో ఇస్తున్నారు.

అప్పటికే మూడు బస్సులు లేకపోవడంతో జనం ఎక్కువైపోయారు. అప్పటికే పావు తక్కువ పదైంది. ఇప్పుడు బసొచ్చినా అందదు. అలాంటి భయంలో ఉండగానే.

"పదండి. డిపో మేనేజర్ని అడుగుదాం. వరుసగా మూడు బస్సులు లేకపోతే ఎలా ఛస్తారు జనాలు." అందులో ఒక యువకుడన్నాడు. కాని అతడి మాటకి జవాబు కాదు కదా? కనీసం విన్నట్లు నటించిన వాళ్ళే ఎక్కువ. దాంతో ఆ యువకుడు కేశవరావు వైపు తిరిగి.

"మాష్టారూ! మీరేనా రండి. ఎడ్యుకేటెడ్ వాళ్ళని చూస్తే వాళ్ళు కాస్త జడుస్తారు". అన్నాడు. ఆ మాటకి గుండెల్లో రాయిపడింది కేశవరావుకి.

"అసలే బస్సులేక ఒకపక్క బెంగతో ఛస్తూంటే ఈ రొంపిలోకి నన్ను లాగుతానంటాడేంటి ఈ గుంటడు" అనుకుని సమాధానం చెప్పకుండా మౌనం వహించాడు.

తన పట్టుదల వదలకుండా ఆ యువకుడు "రండీ! అడుగుదాం. ప్రజల సొమ్ము మీద బతుకుతూ ప్రజల అవసరాలు తీర్చకపోతే మరెందుకండీ. రండి అడుగుదాం. మనకేంటి భయం" అన్నాడు.

ఆ మాట విన్న ఆ పక్కనే ఉన్న మరొకాయన. "ప్రజల మీద బతుకుతున్నామని వారినే కాదు. ఎవర్ని ఏమనగలం చెప్పండీ. ఉదాహరణకి మనం సినిమా కెళతాం. సీటింగ్ అయిపోయాక ఎక్స్‌ట్రా టిక్కెట్లిస్తున్నాడు. మనం కొన్నది హైక్లాస్ టిక్కెట్లయినా వాళ్ళు వేసేది చెక్కబెంచీలే. అంతేకాదు కొన్ని హాళ్ళల్లో మామూలు సీట్లే అధ్వాన్నంగా ఉంటాయి. ఇది మనం కొన్ని దశాబ్దాల నుంచి చూస్తున్నాం. అయినా ఒక్కడైనా "నేను కొన్నది హైక్లాస్ టికెట్. దానికి తగిన కుర్చీ వెయ్యి. ఈ చెక్క బెంచీలేమిటి?" అని అడగగలుగుతున్నాడా. ప్రతివాడికీ భయమే" అన్నాడు.

దానికా యువకుడు "గట్టిగా పదిమంది కలిసి అడిగితే ఒకరోజు కాకపోతే నాలుగురోజుల వాడే వేస్తాడు" అన్నాడు ఆవేశంగా.

"ఎక్కువరోజులక్కర లేదయ్యా! ఒక్కరోజు అడగమను పదిమందీ కలిసి. ఎవరైనా కలుస్తారా? ఎందుకు కలుస్తారు? సీట్లున్నవాడు "నాకెందుకులే" అనుకుంటాడు. టిక్కెట్లు దొరకనివాళ్ళు మనకి సంబంధం లేదులే" అనుకుంటారు. ఇతర క్లాసులకి సంబంధించిన వాళ్ళు "వాళ్ళూ వాళ్ళూ చూసుకుంటారు మనకెందుకు మధ్యన. మనదా క్లాసుకాదుకదా?" అని ఊరుకుంటాడు. ఇక మిగిలింది అలాటి బెంచీలోచ్చినవాళ్ళే. వాళ్ళ ఆలోచన లెలా ఉంటాయో తెలుసా?" ఈ గొడవల్లో పడితే దొరికే సీటైనా పోతుంది. మనకెందుకొచ్చిన గొడవలే ఎలా గోలా మూడుగంటలు కూర్చుని పోయేదానికి మనకెందుకొచ్చిన గొడవలు" అని ఊరుకుంటాడు. మరెవరడుగుతారయ్యా అన్నాడు.

"ఇలా ప్రతి దానికీ భయపడబట్టే ఇలా ఉన్నాం" అన్నాడా యువకుడు. ఆ మాట అంటుండగానే బస్సు రావడంతో ఆ యువకుడిని ఆ మాటలనీ పట్టించుకోకుండా కేశవరావు. ఇందాకటి పెద్దాయనకి కిటికీలోంచి రుమాలు పడేసి ఆ రుమాలు ఎవరైనా తీసేసి కూర్చుం[ట]రేమోనని ద్వారం దగ్గర్నుంచి తోపులాటలో దూరారు. అందర్నీ తోసుకుని ముసలీ, ఆడ, చంటిపిల్లదీ రెవరినీ లెక్కచెయ్యకుండా తోసుకుని వెళ్ళి తను రుమాలు వేసిన సీటు భద్రంగా ఉండడంతో సంతోషించి కూచున్నాడు. టైము చూసుకున్నాడు. పదైంది. అతడి మనసులో అనుకున్నమాట. అసలే "అప్పెండౌన్" చేస్తున్నవాడిని. డిపో మేనేజరు దగ్గరకెళ్ళి గొడవపడితే లేనిపోని తలనొప్పి" అని.

నిజానికి తన డిపార్ట్‌మెంట్‌కి ఆర్టీసీకి ఎక్కడా సంబంధం లేకపోయినా అదో రకమైన పిరికితనం, అందుకే ఇందాక ఆ పాత స్కూలు సంఘటన కూడా గుర్తొచ్చింది.

బస్సు బయలుదేరాక ఆలోచనలు వేణువైపు మళ్ళాయి. నిన్న సాయంత్రం వేణు కేశవరావు ఇంటికి వచ్చి ఉదయం జరిగిన సంఘటనలతో వివరంగా చెప్పి.

"చూడండి కేశవరావుగారు. ఆ నాగభూషణం ఇందాక ఆ భీమారావింటికి వెళ్ళడం చూశాను. అతడెళుతున్నప్పుడు పొరపాట్న అతడి కంట[ప]డ్డాడు. అతడు నా వైపు ఏదోలా చూస్తూ వెళ్ళాడు. భయం వేసి ఇలా వచ్చాను" అన్న వేణు మాటలకి గుండెల్లో భయం పట్టుకున్న కేశవరావుకి అది తన నెత్తిమీద వచ్చి పడుతుందేమోనన్న ఆలోచన వచ్చింది.

ఇతడు చేసిన పనే తింగరి పని. పైగా అది నా నెత్తిన రుద్దడానికి నా దగ్గరకొచ్చాడు. ఇప్పుడెలాగైనా పంపేయాలి. పక్కింటివాడు కదా అని జాలి తలిస్తే ఆ తద్దినం తనకి చుట్టుకుంటుంది" అని ఆలోచించి అంతలోనే లేచి.

"ఏమేవ్! ఇందాక ఏమిటి తెమ్మన్నావ్ ?" అని భార్యని కేకేసి అట్నుంచి జవాబు వచ్చినట్లు" ఆఁ... కాఫీ పొట్లాల కదూ. అలా వెళ్ళి తెస్తాను, తలుపేసుకో" అని భార్యని కేకేసి బయటికొచ్చాడు. అతడి వెనకే వచ్చిన వేణుతో.

"వెధవ ప్రాణం కాఫీ లేకపోతే గడవదండీ! వస్తా" అని మరోమాట కవకాశం లేకుండా గబ




సీత : ఓసే వరాలూ! గొంతు నొప్పిగా ఉందే. ఉపన్యాసం ఇచ్చి ఇచ్చి నొప్పి అయ్యింది... (మూలుగుతూ చెప్పింది).

వరాలు : అయ్యో అలాగా అమ్మగారు... ఒక్కఅయిదు నిముషాలు పిసకమంటారా? నొప్పిగిప్పి అన్నీ మాయమవుతాయి.

— వినోద్‌కుమార్
హైదరాబాద్.

గెబా నడిచివెళ్ళిపోయాడు.

కనీసం తన సమస్యనైనా వినకుండా వెళ్ళిపోతున్న కేశవరావుని చూస్తూ. "అనవసరంగా ఇతడికి చెప్పానురా భగవంతుడా. ఇతగాడేం మోస్తాడో. లేకపోతే ఎందుకిలా మౌనం వహిస్తాడు? నేరకపోయి చెప్పాను." అనుకుని తననే నిందించుకుని ఇంటికి చేరాడు.

ఆ విషయం గుర్తొచ్చిన కేశవరావు ఆలోచనలు కండక్టర్ టికెట్ అడగడంతో ఆగిపోయాయి.

★ ★ ★

"అయితే అతడన్నంతపనీ చేస్తాడంటావా?" అడిగాడు భీమారావ్. నాగభూషణం చెప్పిన మాట విని.

"ఔనుసార్! అతడివరస చూస్తే పెద్దన్యూసెన్సు చేసేట్టున్నాడు. ఎంతధైర్యం లేకపోతే ఇంతవరకూ ఎవరూ అడగని విషయాన్ని నలుగురిలో ఎత్తుతాడు" అడిగాడు నాగభూషణం.

'అదీనిజమే. ఎదురుగుండా ఉన్న ప్రభుకి లేని బాధ, ఆ వైపు నుంచి నడిచే జనాలకి లేనిబాధ. అటు వెళ్ళాల్సిన అసరంలేని వేణు పట్టించుకున్నాడూ అంటే అతడెంత ఘటికుడుకాకపోతే పట్టించుకుంటాడు. అసలే ఎలక్షన్ముందు ఇదివరకు చైర్మన్ శానిటేషన్ విషయంలో ఎంత శ్రద్ధ తీసుకుంటున్నాడో అని అదో పాయింట్గా వాడుకుందామని అలా చేస్తే మనకే బెడిసికొట్టేటట్టుందే. ఇలా అయితే నేను పోటీ చేసినా ఓట్లుపడవు. అందులోనూ కలెక్టరుకి ఫిర్యాదు చేస్తానంటున్నాడు. ఇలాటి ఫిర్యాదులు వెళితే మనకే నష్టం. ఎలక్షన్ అయ్యేవరకైనా మనం అందరితోటీ మంచిగా ఉండాలి" అన్నాడు భీమారావ్.

"ఆ మాటకి నాగభూషణం అయితే ఏం చెద్దామంటారు?" అడిగాడు.

ముందు ఆ కాలువ మూయించి ఆచెత్త మన కూలీలతో ఎత్తించి పారపోయించేయాలి. ఆ తర్వాత మనం ఓట్లు అడగడానికి వెళ్ళాలి" అన్న భీమారావ్ మాటకి నాగభూషణం.

"ఆ వేణుని మాత్రం ఆ పని చెయ్యకుండా ఆపాలి సుమండీ" అన్నాడు ఆ మాట విన్న భీమారావ్. అందుకేనయ్యా ఆ వేణుని, ప్రభుని రేపు మనింటికిరమ్మని పిలవబోతున్నాను" అన్నాడు నవ్వుతూ.

★ ★ ★

ఆ మాట విన్న వేణుపై ప్రాణాలు పైనే పోయాయి. అనుకున్నంతా అయింది. ఇప్పుడా భీమారావ్ రమ్మనికబురు కూడాచేశాడు. ఏమౌతుందో ఏమో! అయినా వెళ్ళకపోతే అదోతంటా ఏమైతే అదేఅవుతుందిలే అని భయంభయంగానే బయలుదేరాడు. భీమారావ్ ఇంటికెళ్ళేసరికి అప్పటికే ప్రభు వాళ్ళింట్లోనే ఉన్నాడు. మొహమాటంగానే పలకరించుకున్నారిద్దారూ.

అంటే తను స్నేహితుడని నమ్మిన ప్రభు కూడా తనకి నమ్మకద్రోహంచేశాడన్న మాట. ఇక ఆ భగవంతుడే రక్షించాలి" అనుకున్నాడు మనసులోనే.

అలాఅనుకుంటూవస్తూన్న వేణుని చూడగానే ప్రభు "ఇంతకీ అసలు విషయం ఇదన్నమాట. ఇతగాడు పెట్టిన పెంటకి తన్ని సాక్ష్యంగా పిలిచారీ భీమారావ్గారు. అయినా "అందరికీ తెద్దునా? కొందరికే తెద్దునా?" అని ఈ వేణు పెద్ద తలనొప్పే తెచ్చాడు. ఇప్పుడేమౌతుందో ఏమో. పొద్దున్నే రోడ్డుమీదచెత్త ఎత్తించి బాగుచేయించి, మురికినీరు వీధిలో రోడ్డు మీదకి రాకుండా అడ్డీ బాగుచేయించారు భీమారావుగారు. ఇప్పుడు ఆవిషయం గురించి అడుగుతారన్నమాట. ఆయన తప్పు ఇంకలేదు కదా? ఇప్పుడు తప్పుకి దొరికింది మనం" అనుకుంటూండగానే నాగభూషణం, భీమారావ్ ఆ గదిలోకి రావడం కనిపించింది. వస్తూనే నాగభూషణం విష్ చేశాడు. భీమారావు గారు కూడా.

"నమస్కారమండీ ప్రభుగారూ!" అంటూ ప్రతి నమస్కారమయ్యాక "మీరేనా వేణుగారంటే?" అన్నాడు వేణువైపు తిరిగి.ఆ మాటకి భయంగానే. "ఔనుసార్!" అన్నాడు. ఇద్దరికీ మనసులో ఏమౌతుందోననే భయం ఉంది పీకుతూనే. అంతలోనే కాఫీలు రావడంతో తాగారిద్దరూ అన్యమనస్కంగానే. అదయ్యాక ప్రభు వైపు తిరిగి భీమారావ్గారు.

"సారీఅండీ ప్రభుగారూ! ఈ మధ్య ఇల్లు బాగుచేయిస్తూ ఆచెత్తపొయ్యడానికి ఖాళీలేక వీధిలో పొయ్యవలసొచ్చింది. ఇప్పుడా పనులై పోయాయి. అందుకే అక్కడంతా క్లీన్చేయించేశాను. ఇన్నాళ్ళూ మీకు ఇబ్బంది కల్గించినందుకు చాలా బాధపడుతున్నాను. అయాంసారీ" అన్నాడు.

ఆ మాట విన్న వేణు భయం మరింత ఎక్కువైంది. ప్రభుకి అపాలజీ చెప్పాడంటే ఇకతనని చితకబాదుతాడన్నమాట. "నేను ఆ ప్రదేశం బాగుచేయించాను. ఇప్పుడు ఇవ్వరా ఆ రిపోర్టేదో" అంటాడు. తనేం జవాబుచెప్పాలి"అని ఆలోచిస్తున్నాడు.

అంతలోనే భీమారావ్గారు వేణుతో "వేణుగారు! మిమ్మల్ని కలవడం నాకెంతో ఆనందంగా ఉంది. మిమ్మల్ని, ప్రభుగారిని ఇప్పుడు పిలవడానికో కారణముంది" అంటూ ఆగారు. ఆ మాటకి ఇద్దరి గుండెలూ వేగంగా కొట్టుకుంటున్నాయి. అతడేమి చెబుతాడోనని. ఆ మౌనం చూసిన భీమారావే "నేను ఈ ఎలక్షన్లో ఈ మునిసిపాలిటీకి చైర్మన్గా పోటీచేద్దామనుకుంటున్నాను. మీ ఇద్దరూ ఈ వీధిలో అందరినీ తెలినవారు కాబట్టి మీ కోపరేషన్తో నన్ను గెలిపించడానికి కృషి చేయాలి. వేణుగారూ! మీరు కొత్తగా వచ్చినా పలుకుబడి కలవారని విన్నాను. అందుకని మీ సాయం కూడా కావాలి" అన్నాడు.

ఆ మాట విన్న ఆ ఇద్దరికీ అది కలో, నిజమో అర్థం కాకపోయినా అంతపెద్దమనిషి అడిగాక కాదనలేకపోయారు.

"మీరు నామినేషన్ వెయ్యండి. మా వీధి వ్యక్తిని చైర్మన్ చేయడానికి కృషి మేం చేస్తాం" అన్నాడు వేణు. ఆ మాటకి భీమారావ్.

"థాంక్సండి. మీ ఇద్దరికీ ఆ సత్తా ఉందని తెలిసే ముందు మిమ్మల్ని పిలిచాను" డబ్బేమైనా అవసరముంటుందా?" అడిగాడు.

"అక్కర్లేదు మీ గెలుపుకోసం మేం కృషిచేస్తాం" అన్నారిద్దరూ నిన్నటి సంఘటనకు ఏమీ జరగనందుకు సంతోషిస్తూ.

ఆ మాటవిన్న భీమారావ్ "హమ్మయ్య! ఇక వీళ్ళతో మనకేం ప్రమాదంలేదు. ఇద్దరూ మన వైపు తిరిగిపోయారు." అనుకున్నాడు. ఎవరి మదిలో భయాలు వారు తాత్కాలికంగా మరచిపోయారు.

బయటకొచ్చిన ప్రభు, వేణులకి ఎక్కడ్నుంచో "ఎంతో వింతే మానవుడు తన నీడకు భయపడు భీరువుడు..." అంటూ పాటవినిపిస్తోంది.

★



'ఓరేయ్! మీ ఇద్దరు అన్నదమ్ములు కదూ'
స్కూల్ పిల్లలని అడిగాడు మాస్టార్.
'అవునండి'
'రామలక్ష్మణుల్లా ఉంటున్నారా'
'లేదండి! వాలీ సుగ్రీవుడిలా ఉంటున్నాం'
'ఆఁ...'

ఎ.వి. రమణబాబు— బి.శివ, విజయవాడ

పశుప్రేమ

ఇటీవల బీహార్లో పశువులన్నీ సమావేశమయ్యాయట. వాటిలో మెజారిటీ పశువులు ముఖ్యంగా మేకలు, గొర్రెలు తమ మాజీ ముఖ్యమంత్రికి రాఖీ కట్టాలని నిర్ణయించుకున్నాయి. అయితే దుర్పష్టవశాత్తు వాటికి ఆ అవకాశం రాలేదట.

— వి.రమేష్
ఆదిలాబాద్.